# విరిగిన కథ

—ఉప్పలూరి పార్వతి

బయటికి వెళదామా, వద్దా అని తర్జన భర్జన పడుతున్న నాకు సందు మొగలో వస్తున్న విగ్రహం కనబడింది. ఇక ఆ వేళకి బయటికి వెళ్ళడం విరమించుకున్నట్లే. ఆ వచ్చేది మాస్టారు. లుంగీ ఎగ్గట్టి, చేత్తో కిరసనాయిలు డబ్బా వూపుకుంటూ ఆయన దగ్గర పడుతున్నారు. మా ఆవిడకి కాఫీ తెమ్మని పురమాయించి, ఇంట్లోంచి రెండు కుర్చీలు తెచ్చి, ఇంటి ముందరున్న ఖాళీ జాగాలో వేశాను. అప్పుడప్పుడూ వో సాయంకాలం కూర్చుని గడపటం మా కలవాటే.

గేటు తీస్తున్న మాస్టారి ముఖంలోకి చూసి పలకరింపుగా నవ్వాను. ఆయన నవ్వలేదు. లోపలికి కొచ్చి మాటా పలుకూ లేకుండా కుర్చీలో కూలబడి కిరసనాయిలు డబ్బా పక్కన పెట్టి ఉస్సురన్నారు. ఆయన ముఖం ఎర్రగా ఎండకి వడలిన పువ్వులా ఉంది. గడ్డం గీసినట్లు లేదు. తెల్లని గడ్డం ఆయన ముఖానికి మరింత దైన్యాన్ని చేకూర్చింది.

“కిరసనాయిలు దొరుకుతూందా?” అనడిగాను నేనే ముందుగా.

ఆయన కొంతసేపు మాట్లాడలేదు. ఆయన ఏదో చెప్ప బోతున్నట్లుగా, ఎలా చెప్పాలమా అని తటపటాయిస్తున్నట్లుగా నాకు తోచింది.

“మా శంకరం పరిస్థితి ఏమీ బాగాలేదయ్యా!” అన్నాడాయన అకస్మాత్తుగా.

నేను కంగారు పడ్డాను. “ఏమయిందండీ? ఏమన్నా సుస్తీగాని...”

“శుభ్రంగా గుండ్రాయిలాగే ఉన్నాడు.” నా మాటకి అడ్డొచ్చారాయన. ఆయన కంఠంలో కొంచెం నిరసన ధ్వనించింది. నాకు కుతూహలం పెరిగింది. ఇక శంకరం పరిస్థితి బాగుండక పోవడానికి ఆస్కారం లేదు. ఇంతలో మా ఆవిడ కాఫీ గ్లాసులు తెచ్చి చేతికిచ్చి, మాస్టార్ని పలకరించి వెళ్ళి పోయింది. మాస్టారు కాఫీ త్రాగుతూ కూర్చున్నారు మౌనంగా. ఆయన చెప్ప దల్చుకున్నప్పుడు తప్ప ఏదీ తరిచి అడగడం వల్ల ప్రయోజనం ఉండదని చాలా కాలంగా ఎరిగిన వాణ్ణి కావడంచేత నేనూ మాట్లాడకుండా కూర్చున్నాను.

మాస్టారు నాకు చిన్నప్పటి ఎలిమెంటరీ స్కూలు మాస్టారు. అప్పుడాయన కొత్తగా ఉద్యోగంలో చేరారు. అప్పటికీ, ఇప్పటికీ ఆయన జీవన ప్రవాహం ఒక్కలాగే ఉంది. సంసారం మాత్రం పెరిగింది. రిటైరుమెంటు దగ్గర పడుతున్నదని ఆయన కలిసి నపుడల్లా ఒకసారి చెబుతూనే ఉంటారు. నేనూ చదువు పూర్తి చేసుకుని ఉద్యోగంలో ప్రవేశించి మా వూళ్ళోనే స్థిర పడడంతో మా గురు-శిష్య సంబంధం ఒక విధమైన స్నేహంగా మారింది. వయోభేదం దానికేం పెద్ద అడ్డు రాలేదు.

ఆయన మాటలు మళ్ళీ నా ఆలోచనలకి అంతరాయం కలిగించాయి.

“ఎవరో వాడికి మందో, మాకో పెట్టారయ్యా! అదో మోస్తరుగా తయారయ్యాడు. చదువుకి గుంట తవ్వి గంట వాయించాడు. ఎక్కువ మాట్లాడడు. అసలు మా పిల్లడేనా అని మాకు అనుమానం వస్తూంటుంది అప్పుడప్పుడు. ఎప్పుడేనా ఒక పూట మాట్లాడాడూ అంటే ఇంట్లో అందరి మీదా విసుర్లులా, విసుర్లా... ఇవే. ఇంకోటి లేదు. వాడేదో తవ్వి మాకు తలకెత్తుతాడన్న ఆశ పూర్తిగా పోతూందయ్యా! మా ఆవిడ ఏడ్చిందే ఏడ్చినట్లుగానే ఉంటుంది. చివరకు మా బ్రతుకు లెట్లా తెల్లారాలని రాసుందో, ఏమో?”

శంకరం ఎందుకిలాగ తయారయ్యాడో నా కంతు పట్టలేదు. మాస్టారి సంతానం అందర్లోకి పెద్దవాడతను. తెలివయిన వాడే. ప్రతి క్లాసూ బుద్ధిగా పాసవుతూ వచ్చాడు. మాస్టారు అతని మీద ఎన్ని ఆశలు పెట్టుకున్నారో నాకు బాగా తెలుసు.

అక్కడా అక్కడా చిరుగులు పట్టిన ఆయన అంగీ, దీనమయిన ఆయన ముఖమూ చూస్తూంటే నాకు జాలి వేసింది. బాధ్యత నెత్తిన పడని పాట గంపల కొద్దీ సానుభూతి కురిపించడానికి మనుష్యు లెప్పుడూ తయారుగానే ఉంటారు కాబట్టి, శంకరం ఎందుకలా అయ్యాడో ఆలోచించడంకంటే మాస్టార్ని ఓదార్చడం నా ముఖ్య కర్తవ్యంగా తోచింది.

“అన్నీ అవే సర్దుకుంటాయిలెండి! మీరవన్నీ మనసులో పెట్టుకుని మీరు ఇదవ్వకండి...” సర్ది చెప్పబోయాను. ఆయన నా ఓదార్పునేం పట్టించుకున్నట్లు లేదు.

తన దారిన—“తను వాడికి మట్టి డబ్బు పిచ్చి పట్టిందయ్యా!” అన్నారు.

“మంచిదే కదండీ!”

“అదేమిటయ్యా! నువ్వూ అదే మాటా? డబ్బు మహా పాపిష్టిది. దాని పిచ్చిలో పడ్డవాడు నూతిలో పడ్డట్టే. ఇక పైకి రావడం కల్ల. అయినా నాకు తెలియక అడుగుతాను. వెధవ డబ్బు ఈ వేళ ఉంటుంది, రేపు పోతుంది. జీవితంలో డబ్బే ప్రధానంటయ్యా?” ఆయన నన్ను కోప్పడ్డారు. బుర్ర గోక్కున్నాను.

“నే పోతామరి” అంటూ ఆయన లేచారు.

“అదేమిటండీ? ఇప్పుడే కదా వచ్చారు. కాసే పుండి పోరాదూ?”

“ఇదిగో, ఈ కిరసనాయిలు పట్టుకు వెళితేనే రాత్రికి మాకు భోజనం ప్రాప్తం. మళ్ళీ ఓ మాటు కాస్సేపు తీరికగా కూర్చుంటాలే. మా శంకరం గనక నీ కన్పిస్తే కాస్త మందలించు” అని చెప్పి ఆయన వెళ్ళిపోయారు.

చిన్న వూళ్ళో జీవితం ఇంకా పూర్తిగా యాంత్రికం కాలేదు. అందుకే పక్కవాడి గురించి పట్టించుకోవడానికి కాస్త తీరుబాటు మిగులుతూనే ఉంటుంది.

అందుకే ఒకనాడు బజార్లో పోతున్న వాణ్ణల్లా శంకరం కనిపించగానే చప్పట్లు కొట్టి పిలిచాను. అతను వెనక్కి వచ్చాడు. ఇదేమిటి? నిన్న మొన్నటి ఈ నూనూగు మీసాల వాడు ఇంత పెద్ద వాడు అయ్యాడు! నే నెరిగిన శంకరం కాదనిపించింది. మనిషి నల్లబడ్డాడు. మొహం మోటు తేలింది.

వస్తూనే—“నమస్కారమండీ” అన్నాడు. ప్రతి మనిషికీ కొన్ని ప్రత్యేకతలు ఉంటాయి. కాలం, పరిసరాలూ, రూపు రేఖలూ—ఎన్ని మారినా అవి మాత్రం మా[illegible] మనకి మనిషిని పట్టిస్తాయి. గడ్డం పెంచినా అతని నవ్వులోని ప్రత్యేకత మారలేదు.

“కనిపించడమే మానేశావు!”

సమాధానంగా మరోసారి నవ్వాడు తప్పుక్కు మనేట్టు.

కాస్సేపు కుశల ప్రశ్నలువేసి, “పనేమీ లేకపోతే నా వెంబడి రారాదూ?” అనడిగాను. పని లేనట్టే ఉంది—వెంటనే నావెంట నడిచాడు. చెట్ల చాటు నుండి సూర్యకిరణాలు పసిడి శరాల్లా తాకి మాస్తున్నాయి. కాలువ గట్టుకి చేరాము. అవతలి ఒడ్డున చేలన్నీ పలుపు తిరిగి గాంభీర్యాన్ని సంతరించుకున్నాయి. ఒకచోటు చూసుకుని కూర్చున్నాము. మాటి మాటికీ శంకరాన్ని చూస్తున్న నాకు రెండు మార్పులు స్పష్టంగా గోచరించాయి. అతని మాటలూ, చేష్టలూ ఇది వరకెన్నడూ లేనంత బాలెన్స్‌డ్‌గా ఉన్నాయి. ఇంకోటి— గుబురుగా పెరిగిన అతని కను బొమ్మల కింద చిన్నకళ్ళు ఇది వరకెన్నడూ లేనంత కాంతివంతంగా కూడా ఉన్నాయి. శంకరం జేబులో సిగరెట్ పాకెట్ తీసి ఒకటి తను తీసుకుని నావంకచూస్తూ, “మీరు కాల్చరుగా!” అన్నాడు.

నాకు చిన్నతన మనిపించింది. తనకన్నా పెద్ద వాణ్ణనేనా లేకుండా అతడు నా ముందర సిగరెట్ కాల్చబోవడం నా కంతగా రుచించలేదు. ఆపాటికే అతను ఒక సిగరెట్టు అంటించుకుని పీలుస్తున్నాడు. అతని పద్ధతి చూస్తుంటే మాస్టారు కలవర పడ్డంలో వింత లేదనిపించింది. సూటిగా చెప్ప దలచుకున్న నాలుగు ముక్కలూ చెప్పేసి పోదామని నిశ్చయించుకున్నాను.

“కాలేజీ ఎందుకు మానేసినట్లు?” అన్నాను సూటిగా. అడిగానే గానీ, సమాధానంలో నాకంత కుతూహలంలేదు.— అతనేం చెబుతాడో నేను ముందే వూహించుకోగలను కాబట్టి.

శ్రీటెక్స్
ఫ్యాబ్రిక్స్
ఇంటింటి
అవసరాలకు...
ఇంటిల్లిపాది
ఆనందానికి...
శ్రీటెక్స్
దుప్పట్లు
శ్రీటెక్స్
తువ్వాళ్ళు
శ్రీటెక్స్
ఫర్నిషింగ్స్
అందానికి...
ఆకర్షణకి...
మన్నికకు...నమ్మికకు
మేలైన రంగులకు
వాడండి!
SreeTEX® SALEM
ఉత్పత్తిదారులు:
ఓ.జి. టెక్స్‌టైల్స్
(ప్రై) లిమిటెడ్.
సేలం-636006


'చదువుకునేం లాభం? ఉద్యోగం దొరకదు' అంటాడని నా నమ్మకం. అలాగే అంటే నేనేం చెప్పాలో ముందే వూహించుకుని పెట్టుకున్నాను. శంకరం సిగరెట్టు విసిరేస్తూ కొంటెగా నావంక చూశాడు.

"మా నాన్న మీదగ్గరి కెప్పుడొచ్చాడు?" అనడిగాడు.

"ఎప్పుడొస్తేనేంలే? ముందు నేనడిగిన దానికి సమాధానం చెప్పు" అన్నాను.

"కుదరక" అన్నాడు వెంటనే.

"అంటే?"

"దేనికీ కుదరక—చదవడానికి పుస్తకా లుండవు. వేసుకోవడానికి బట్టలుండవు. ఫీజు కట్టడానికి డబ్బులు ఉండవు. దేనికీ ఏదీ ఉండదు."

నాకు ఆశించని సమాధానం వచ్చింది. కొంచెం తడుముకున్నాను. "అన్నీ వీలుగా ఉన్నా, నువ్వే చదువుకోవడం లేదంటాడు మీనాన్న" అన్నాను.

"అవును. ఆయన దృష్టిలో అన్నీ ఉన్నాయి. ఒక జత బట్టలు ఉన్నాయి. ఫ్రీ లైబ్రరీ ఉంది. ఫీజు కట్టడానికి ఏ డబ్బున్న స్నేహితుడో ఉన్నాడు."

"ఏదో ఒకలాగ కష్టపడి ఆ డిగ్రీ పూర్తి చేయాలని ఆయన ఉద్దేశ్యం."

"అంత కష్టపడి చదవడం నా కిష్టం లేదు."

"ఏం పాపం?" అన్నాను కొంచెం వెటకారంగా.

"అలాచేసి ఆయన నమ్మకాలకి మరింత బలం కల్పించడం ఇష్టం లేక." తుంచినట్లు అన్నాడు.

నాకు కొంచెం అగమ్యంగానూ, వింతగానూ అనిపించింది.

"నీ చదువుకీ, మీ నాన్న నమ్మకాలకీ సంబంధం ఏమిటో నాకంతు బట్టడం లేదు" అన్నాను.

శంకరం నవ్వినా ఈ సారి అది పేలవంగా ఉంది.

"అది నా చదువుకీ, ఆయనకీ ఉన్న సంబంధం కాదు. నా జీవితానికీ, ఆయనకీ ఉన్న సంబంధం. పిచ్చి భ్రమల్లో, భరించలేని హిపోక్రసీతో జీవితాన్ని గడిపేస్తూ, నేనూ అదే మూసలో తయారు కావాలని ఆయన ఆశిస్తే నేనేం చెయ్యను? జీవితంలో అడుగడుగునా నాకు కనిపించే వైరుధ్యాలు నాకు పిచ్చెక్కిస్తున్నాయి. ఆయన నిష్కామ యోగి. అయినా డబ్బు మంచిని కంటాడు. నిత్యమూ ఆయనకి డబ్బుతోనే అవసరం. అంతరాంతరాల్లో డబ్బు మీద ప్రేమ. కానీ, డబ్బు క్షుద్రమయినది. డబ్బున్న వాడికి తిండి అరగదు. నిద్ర పట్టదు. కనీసం అలా అనుకోవాలి. లేకపోతే ఆయనకు తోచవద్దూ? కడుపు నిండా తిని తెల్లని బట్టలు వేసుకున్న వాడెవడికీ చదువు ఒంటబట్టదు. వీధి దీపాల కింద చదువుకున్న వాళ్లే మహామహులవుతారు. చినిగిన బట్టలు వేసుకుంటే ఏదో ఒకనాటికి తత్వవేత్తవు కాకపోవని ఆయన నమ్మకం."

వాళ్ళిద్దరి తపనా కొంతలో కొంత నా కర్థం అయింది. నాకు మబ్బు విడివడి నట్లయింది.

"పిటుస్సిటివి పక్కకి పెట్టి, ఆయన నిస్సహాయత నెందుకు గుర్తించవు, శంకరం?" అన్నాను.

"గుర్తించను, శ్రీధరంగారూ. ఈ రకమైన నిస్సహాయతల మీద నాకు సానుభూతి లేదు." అతని గొంతు కఠినంగా వినిపించింది.

"మీ నాన్నని విమర్శించడంతోనూ, ఆయన నమ్మకాల్ని వమ్ము చేసే ప్రయత్నంలోనూ నీ భవిష్యత్తు నువ్వే పాడు చేసుకుంటున్నావు, శంకరం" అని హెచ్చరించాను.

ఎదురుగా కాలువ నిశ్శబ్దంగా పారుతూంది. చల్లగాలి ఒంటికి రివ్వున తగిలింది. ఆకాశాన అరవేసుకున్న చుక్కలకోక నీడలో కూర్చున్న మమ్మల్ని అనిర్వచనీయ మయినవి విషాదం చుట్టుముట్టిన ట్లనిపించింది నాకు. దానికి లయగా వణుకుతున్న శంకరం కంఠం వినిపించింది.

"నాకు భవిష్యత్తే లేదు, శ్రీధరంగారూ! ఏ కాస్త ఉన్నా, అది నాచేతిలో ఉండదు. త్వరగా చేతికందాలని మానాన్న వయసు మూడేళ్ళు ఎక్కువ రాయించి స్కూల్లో చేర్పించినపుడే అది ఒక ఇనప చట్రంలో బిగించ బడింది.

"మా చిన్న చెల్లెలి వయసెంతో తెలుసా, గురువుగారూ?"

నాకు ఆపిల్ల మొహమే గుర్తుకు రాలేదు. ఇంకా ఏం చెప్పను? "నాకు తెలియదయ్యా" అన్నాను.

"మూడేళ్ళు. ఆపైన ఇంకెందరు? ఎనిమిదో, తొమ్మిదో...ఎంతయినా తక్కువ కాదు. వాళ్ళందరికీ నేను చదువులు చెప్పించాలి. పైకి తీసుకుని రావాలి. పెళ్ళిళ్ళు చెయ్యాలి. ఆదర్శవంతుడయిన ప్రథమ పుత్రుణ్ణి కావాలి. నా తమ్ముడు ఇంజనీరే కావచ్చు. వాడికి చదివించే అన్న ఉన్నాడు. కానీ, నేను మాత్రం అర్జెంటుగా కుటుంబ సంరక్షణార్థం ఒక చాకిరి పద్దు గుమస్తా నవుతాను. నాకు ఆశల్లేవు. కోర్కెల్లేవు. భవిష్యత్తు లేదు. నా జీవితం నా ఇష్టం వచ్చినట్లు నడుపుకునే స్వేచ్ఛ లేదు." అతని కంఠం వణికింది. నాగుండె వణికింది. నేను చెప్పదలుచుకున్న వన్నీ ఎప్పుడో మరిచి పోయినాను. ఇంక మాట్లాడేందు కేమీ మిగిలినట్లు కూడా నా కనిపించలేదు. లోక ధర్మంగా చెప్పిన నాలుగు మాటలకు కూడా పెద్దగా ప్రయోజనంలేదని తెలిసివచ్చింది. శంకరం రెక్కలు విప్పడానికి సిద్ధం అవుతున్న పక్షిలా కనిపించాడు. శంకరం బాట వేరు అని నా కర్థం అయిపోయింది.

లేచి నడక సాగించాము. మాస్టారి ఇల్లు దగ్గర పడుతున్న కొద్దీ బిగ్గరగా మాటలూ, నవ్వులూ వినిపిస్తున్నాయి. ఇంటి ముందర చతుర్ముఖ పారాయణం జోరుగా సాగుతూంది. నన్ను చూస్తూనే మాస్టారు ముఖం ఇంత చేసుకుని ఆహ్వానించారు.

"ఏమిటండోయ్! బహుకాల దర్శనం. ఒక ఆట వేస్తారా?"

"వద్దండి" అన్నాను మొహమాటంగా.

"ఇవేం క్లబ్బుల్లో ఆటలనుకో మోకండి. మా దంతా రూపాయిలో పు వ్యవహారమే! ఎంతయినా పైస లేందే రంజు లేదు కదండీ ఆటలో? అందుకు. . ."

"అబ్బే! ఇంటి దగ్గర మా ఆవిడ ఎదురు చూస్తూంటుందండీ" అని తప్పించు కున్నాను.

"అయితే పోనీలెండి. కాస్త కాఫీ తీసుకుని వెళుదురుగాని" అంటూ ఆయన భార్యని కేకేశారు.

"ఇప్పుడు కాఫీ ఏమిటండీ? వేళగాని వేళ" అని నేను వారించేంత లోపునే—

"మా ఇంట్లో కాఫీకు వేళగాని వేళ అంటూ ఏదీ లేదు లెండి—ఎల్లవేళలా లభ్యమే" అన్నాడు లోపలనుంచి వచ్చిన శంకరం. బట్టలు మార్చి లుంగీ కట్టుకొని వచ్చాడు.

కాసేపటి కో పన్నెండేళ్ళ పిల్ల కాఫీ పట్టుకొచ్చి నా కిచ్చింది.


"మా అమ్మేది?" అడిగారు మాస్టారు ఆ పిల్లని.

ఏ సముద్ర మథనం జరుగుతోందో నాకు కని పిస్తోంది. నా దృష్టి ఆయన వెనకగా వరండాలో లైటు దగ్గర చేతులు కట్టుకు నిలబడ్డ శంకరం మీద పడింది. తుఫాను ముందటి ప్రశాంతతలా గంభీరంగా వింటున్న శంకరం మహాప్రవాహంలా వీటి పె టిమెంట్ల గోడలు పెళ్ళున బద్దలు కొట్టుకుని బయటికి పోతున్నాడని మాస్టారి కెలా చెప్పను? దూరం అవుతున్న కొద్దీ తిరిగి చూస్తుంటే ఇద్దరూ చెరో ప్రశ్నార్థకంలా కనిపిస్తున్నారు. తన జీవితం బాగు లేక పోవడానికి తన తండ్రి అసహాయత, నమ్మకాలు, చేతకాని తనము కారణాలని శంకరం విశ్వాసం.

జీవితాన్ని మెరుగు పరుచుకోవచ్చునని వాళ్ళ ఆశ. అనుకున్నది అనుకున్నట్లు జరగక పోతే రానున్నది ఏదో చేజారి పోతుందేమో నన్న ఆరాటం, కోపం, ఉక్రోషం.

ఇద్దరూ రోగానికి పై పూత మందు వెతుక్కు రాళ్ళి ఆలోచిస్తున్నారు. అదృశ్యంగా ఉన్న టక్కు పిడికిట్లో ఇరుక్కుని గిజగిజలాడుతూ, తమకున్న అసౌకర్యాని కంతటికీ పక్కనున్నవాడి బాధ్యతా రహితమయిన ప్రవర్తనే కారణమని నమ్ముతున్నారు అమాయకంగా.

మరి కొన్ని రోజులకి మాస్టారు మోహం వేలా డేసుకొని వచ్చి చెప్పారు—శంకరం కనిపించటం




"సినిమా కెళ్ళిందీ, నాన్నా!" అన్న దా పిల్ల.

కాఫీ తాగి సెలవు తీసుకుని వస్తూంటే నన్ను దిగవిడిచే నెపంతో బయటికి వచ్చిన మాస్టారు "ఏమంటాడు ?" అని గొణిగాడు.

"'నాకు తోచిన రెండు ముక్కలు చెప్పాను" అని తప్పించు కున్నాను. నా సమాధానం ఆయనకి సంతృప్తి కరంగా లేనట్లు నాకు తెలుసు. కానీ నేను చెయ్యగలిగిందేమీ లేదు.

కాస్త దూరం నడిచి వెనక్కి తిరిగి చూశాను— మాస్టారింకా గేట్లోనే ఉన్నారు. ... ఉన్నారు ...

శంకరం తాగా హించినట్లు, పెరిగి ఓన నాడు కాలేకపోడానికి అతనికి పట్టిన దుర్బుద్ధి. తల తిరుగుడూ కారణాలని మాస్టారి నమ్మకం. తన తండ్రి తన దృక్పథాన్ని మార్చుకుని, ఇంట్లో పేకాటలూ, కాఫీలూ, సినిమాలూ కట్టి పెడితే పరిస్థితి మెరుగు పడవచ్చుని శంకరం ఉద్దేశ్యం కావచ్చు. ... గుమస్తాగా ... తన కష్టాలన్నీ ... ... విశ్వాసం. ... ... చేసే ...

లేదని. ఏ సాహిసం విలది నిజం. శంకరం రెక్కలు వచ్చి ఏ దూర తీరాలకో ఎగిరి పోయాడు.

"సమస్య పరిష్కారం ఆ మనోమిది" అన్నా మా ఆవిడ—వాళ్ళ ఒంటరిగా ఉన్నప్పుడు.

"ఏది? సమస్య పరిష్కారం కాలేదు. సమ స్యల్లో పడ్డ ఇద్దర్లో ఒకళ్ళు పారిపోయారు అతి ... కాబట్టి ఈ కథ మధ్యలో ఎంది. దీని ... అన్ని కథ ... ... కావు. ... ... ఉంటాయి. సమస్య ... ఉంది" ... న్నాను.

*